**నయా మాల్**



## కుడి - ఎడమల కోసం..



**నేటితరం** ప్రొఫెషనల్ గేమర్లు, గ్రాఫిక్ డిజైనర్లకు.. మౌస్ నియంత్రణలో కచ్చితత్వం అవసరం. వారికి అనుకూలంగా ఉండేలా అమెరికాకు చెందిన 'టార్గస్' సంస్థ.. 'ఎర్గో ఫ్లిప్' పేరుతో స్మార్ట్ మౌస్‌ను తీసుకొచ్చింది. ఇందులో 'బ్లూట్రేస్' టెక్నాలజీని వాడారు. దీనివల్ల ఎలాంటి ఉపరితలంపైన అయినా ఇది సమర్థంగా పనిచేస్తుంది. అంతేకాదు.. దీనిని కుడి నుంచి ఎడమకు, ఎడమ నుంచి కుడికి చాలా సులభంగా కన్వర్ట్ చేసుకోవచ్చు. ఫలితంగా, ఎడమచేతి వాటం ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బ్లూటూత్ 5.0తో వైర్‌లెస్‌గా కంప్యూటర్‌కు కనెక్ట్ అవుతుంది. దీని బరువు 130 గ్రాములు మాత్రమే! యాంటీ మైక్రోబయాల్ టెక్నాలజీని ఉపయోగించడం వల్ల బ్యాక్టీరియా, వైరస్ లాంటి సూక్ష్మక్రిములను నిరోధిస్తుంది. ఇందులో శక్తిమంతమైన 4000 డీపీఐ పిక్సార్ట్ ఇన్‌ఫ్రారెడ్ ఆప్టికల్ సెన్సార్‌ను వాడారు. ఇది ప్రొఫెషనల్ గేమర్స్‌కు చాలా అనుకూలంగా ఉంటుంది. 85 శాతం రీసైకిల్ చేసిన ప్లాస్టిక్‌ను వాడి తయారుచేసిన 'ఎర్గో ఫ్లిప్' మౌస్ ధర. రూ. 6,300. us.targus.com ద్వారా కొనుగోలు చేయవచ్చు.




## ఫాస్ట్‌ట్రాక్.. ఫస్ట్‌క్లాస్!

**యువతరం** కోసం భారత్‌కు చెందిన ప్రముఖ ఫ్యాషన్ యాక్ససరీల సంస్థ ఫాస్ట్‌ట్రాక్.. సరికొత్త రగ్గడ్ స్మార్ట్ వాచీలకు రూపకల్పన చేసింది. ఫాస్ట్‌ట్రాక్ ఎక్స్‌ట్రీమ్ ప్రొ పేరుతో ఇటీవలే మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇందులో 466*466 పిక్సెల్ రిజల్యూషన్ కలిగిన 1.43 అంగుళాల ఎల్‌ఈడీ డిస్‌ప్లేను ఏర్పాటుచేసింది. సింగిల్ సింక్ బ్లూటూత్ కాలింగ్‌తోపాటు 100కుపైగా స్పోర్ట్స్ మోడ్స్‌ను ఈ వాచీలో పొందుపరిచింది. క్యాలిక్యులేటర్, ఆటో స్ట్రెస్ మానీటర్, ఇన్ బిల్ట్ గేమ్స్, ఏఐ వాయిస్ అసిస్టెంట్‌లాంటి అదనపు ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఐపీ68 వాటర్ రెసిస్టెంట్‌తో వస్తున్న ఈ వాచీని చేతికి పెట్టుకొని ఈత కూడా కొట్టొచ్చని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో అత్యవసర శాఖలను అప్రమత్తం చేసే ఎస్‌ఓఎస్ కాలింగ్ సదుపాయాన్ని అందిస్తున్నది. ఏడాది వారంటీతో వస్తున్న ఈ స్మార్ట్ వాచీ ధర. రూ. 3,999. fastrack.inద్వారా కొనుగోలు చేయవచ్చు.




## ఎక్కడుంటే అక్కడే..

**ఆరోగ్యానికి** సంబంధించిన హెల్దీ డ్రింక్స్‌ను మిక్స్ చేసుకోవడానికి.. 'బ్లెండర్స్' ఎంతో ఉపయోగపడుతున్నాయి. అయితే, ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న అనేక రకాల బ్లెండర్లు పెద్ద సైజులో ఉంటున్నాయి. దాంతో జిమ్‌లో ఉన్నప్పుడు, పార్క్‌లో వ్యాయామం చేస్తున్నప్పుడు తాజా హెల్త్ డ్రింక్ తాగే అవకాశం ఉండటం లేదు. ఈ సమస్యకు ప్రఖ్యాత ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ 'నింజా' పరిష్కారం చూపింది. 'నింజా బ్లాస్ట్' పేరుతో పోర్టబుల్ బ్లెండర్‌ను ఇటీవలే మార్కెట్లోకి తీసుకొచ్చింది. వాటర్ బాటిల్‌ను పోలినట్టు ఉండే ఈ బ్లెండర్‌ను ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చు. మీరు ఎక్కడ ఉంటే అక్కడే.. తాజా ప్రొటీన్ షేక్స్, స్మూతీలు, ఫ్రోజెన్ డ్రింక్స్ చేసుకొని తాగొచ్చు. సూపర్ స్పీడ్ మోటర్, స్టెయిన్లెస్ స్టీల్ బ్లేడ్లు, అర లీటర్ కెపాసిటీ జార్.. ఈ బ్లెండర్ ప్రత్యేకతలు. సింగిల్ బటన్ ఆపరేషన్‌తో వస్తున్న ఈ బ్లెండర్‌ను వాడటం ఎంతో సులభం. ఆహార పదార్థాలను ఇందులో వేసేసి ఒక్క బటన్ నొక్కితే చాలు.. మీకు కావాల్సిన పండ్ల రసాలను మీ ముందు ఉంచుతుంది. వివిధ రంగుల్లో లభ్యమవుతున్న 'నింజా బ్లాస్ట్' వెల రూ. 5,200 ninjakitchen.comతోపాటు అన్ని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలో లభిస్తుంది.



**జిమ్‌కు** వెళ్లి చెమటలు పట్టేలా వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదనీ, రోజూ ఓ గంటపాటు 'రోయింగ్' చేస్తే చాలన్నది ఆరోగ్య నిపుణుల మాట. గుండె, రక్తనాళాలు, ఊపిరితిత్తుల ఆరోగ్యానికి 'రోయింగ్' ఉత్తమమైన వ్యాయామమని వారు చెబుతున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొనే అమెరికాకు చెందిన వ్యాయామ ఉత్పత్తుల సంస్థ 'హైడ్రో'.. సరికొత్త రోవర్‌ను తయారుచేసింది. 'హైడ్రో ప్రొ రోవర్' పేరుతో వచ్చిన ఈ జిమ్ పరికరం.. గుండె ఆరోగ్యాన్ని కాపాడటంతోపాటు రక్త ప్రసరణను మెరుగుపరచడం, ఒత్తిడిని తగ్గించడంలోనూ సహాయపడుతుంది. దీనిపైన వ్యాయామం చేస్తే.. నీటిపై పడవలో రోయింగ్ చేసిన అనుభూతిని కలిగిస్తుంది. స్లీక్ ఫ్రేమ్, ఎర్గానామిక్ డిజైన్‌తో వస్తున్న ఈ అత్యాధునిక రోవర్‌పై 5000లకు పైగా వర్కవుట్లను చేసుకోవచ్చు. ఏడాది వారంటీతోపాటు 30 రోజుల హోమ్ ట్రయల్‌తో వస్తున్న ఈ రోవర్ ఖరీదు రూ. 1,45,000. hydrow.com ద్వారా ఆర్డర్ ఇవ్వవచ్చు.

## ఆడుతూపాడుతూ.. ఆరోగ్యంగా!

